# ఏఆర్ డిజిటల్ ఎక్స్‌రే ఈసీజీ సెంటర్ని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నూతనంగా చర్చ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఏ ర్ డిజిటల్ ఎక్రే ఈసీజీ స్కాన్ సెంటర్ ని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు రెడ్డి రంజిత్ రెడ్డి, ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,జిల్లాకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,మండల పార్టీ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘునాద్,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్, వార్డ్ సభ్యులు యాట వినీత్, కొల్లి హరి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

- కొమ్ము రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు
- నెక్కొండ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య







**తొలి అక్షరం/నెక్కొండ మే 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని వారి నివాసం లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,దాసరి శ్రీనివాస్,మాజీ టౌన్ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,పొడిశెట్టి సత్యం,ఈదునూరి వెంకన్న,సూరిపల్లి సర్పంచ్ గడ్డం రజిత సురేష్,నెక్కొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు,ఈదునూరి దిలీప్,ఉప సర్పంచ్ గడుదుల రాజశేఖర్,కొయ్యడ శ్రీనివాస్,చేవ్వా రాజ్ కుమార్,పోలిశెట్టి చరణ్,మార్క వెంకటేష్,ఈదునూరి అనిల్,గంద్రకోటి నరేందర్,మాతంగి కిషోర్,గుగులోతు సురేందర్,అభి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు



**తొలి అక్షరం/నెక్కొండ మే 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఘంట వెంకట రమణ రెడ్డి -నళిని రెడ్డి ల కుమార్తె నీతా రెడ్డి -ప్రణయ్ కుమార్ రెడ్డి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య ,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,మాజీ రామాలయ కమిటీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు,సీతారాం పురం పార్టీ అధ్యక్షులు చేవ్వా రాజు,మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్,పోలిశెట్టి చరణ్,ఈదునూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 8:** వరంగల్ జిల్లా నెక్కొండలోని రోహిణి నర్సింగ్ హోమ్ ప్రముఖ డాక్టర్ గంటా రమణారెడ్డి -నళిని రెడ్డి ల కుమార్తె నీతా రెడ్డి -ప్రణయ్ కుమార్ రెడ్డి ల వివాహ వేడుక కీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు చల్లా శ్రీపాల్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ నర్సంపేట కోర్ట్ ఏ జి పి బండి శివ కుమార్ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘునాద్ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు జాన్సీ మెడికల్ స్టోర్ అధినేత చల్లా లక్ష్మా రెడ్డి ఇదునూరి ప్రభాకర్ డాక్టర్ దంతల అశోక్ చల్లా ప్రవీణ్ రెడ్డి సుధాకర్ పాల్గొన్నారు.

# నాని గార్డెన్స్‌లో నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారాల్ రాము



**తొలి అక్షరం/నెక్కొండ మే 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఉర్సుగుట్ట దగ్గర నాని గార్డెన్ లో నలినీ రెడ్డి డాక్టర్ జి వి రమణారెడ్డి ప్రధమ పుత్రిక నీతారెడ్డి -ప్రణయ్ రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరై అర్జింతలు వేసి ఆశీర్వదించిన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము శఎమ్మార్పీఎస్ టీ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఈదునూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునికి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు

## - చల్లా రగోత్తం రెడ్డి - తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్



**తొలి అక్షరం/నెక్కొండ మే 8:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా రగోత్తం రెడ్డి - మంజుల లకు హృదయ పూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు. ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు.

# మక్క రైతు కన్నెర్రా...

- మక్కలు కొనుగోలు చేయాలనీ రైతుల దర్న.
- నెక్కొండ నర్సంపేట ప్రధాన రహదారిపై రైతుల ధర్నా



**తొలి అక్షరం/నెక్కొండ మే 8:** వరంగల్ జిల్లాలో కొన్ని మండల కేంద్రంలో మక్కా రైతులకు మద్దతుగా రైతు ధర్నాలో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరుగాల్ల కష్టం చేసి పండించిన రైతన్న మొక్కలు రైతన్నలు నాటుకోవాల్సిన పరిస్థితి ప్రజా పరిపాలనలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనమండలి మాజీ చైర్మన్ నేతి



**తొలి అక్షరం/రామన్నపేట మే 8:**మాజీ మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్ తో కలిసి పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేసినఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్బాటసింగారం పద్మశ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇంద్ర పాలనగరం గ్రామానికి చెందిన తెడ్డు వెంకటేశం కుమారుడుతెడ్డు వినయ్ -నిఖితల వివాహం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీరధించి, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేశారుఆర్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇంద్ర పాలనరం గ్రామానికి చెందిన భువనగిరి దాసు కుమారుడు రజినీకాంత్ -సమిత ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసినశాసన మండలి మాజీ చైర్మన్ నేతి విధ్యాసాగర్ ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

- చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ హరి ప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ మే 8:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో ని నందమూరి నగర్ కాలనీ కీ చెందినమెరుగు సునీత -సుదర్శన్ ల కుమారుడు నిఖిల్ -అనూషల వివాహ వేడుక కీ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ సింగం కళకర్ అక్షిత దినపత్రిక విలేకరి సింగం అరుణ్ ఇటికల సంజీవ, కందిక ప్రవీణ్ ఇదునూరి హరీష్ హరీష్, రాజేష్,మనోజ్,వంశీ, సన్నీ,అనిల్, కళ్యాణ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూరం నారాయణ రెడ్డి చిత్ర పటానికి నివాళు లర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి. రవిచంద్ర



**తొలి అక్షరం/రామన్నపేట మే 8:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా వెల్లంకి గ్రామం లో వారి నివాసానికి వెళ్లి వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ నికీ ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలి కోరుకోవడం జరిగింది

# దళితులపై బీజేపీ వివక్ష!

- టీవీకే ప్రభుత్వానికి గవర్నర్ అడ్డుకట్ట
- సర్పంచ్ చందు నాయక్ మండిపడ్డారు
- 108 సీట్ల టీవీక్‌కు మెజారిటీ లేదా అంటూ తిరస్కరణ
- ఉప్పరిగడ్డ సర్పంచ్ కేంద్రం మీద ఆరోపణలు




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 08:** ఫరూక్‌నగర్ మండలం ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, బీజేపీ ప్రభుత్వం దళితులపై వివక్ష చూపుతోందని ఆరోపించారు. తమిళనాడులో వెనుకబడిన వర్గాల పార్టీ తెవి (టీవీకే )కి ప్రజలు 108 శాసనసభ సీట్లు ఇచ్చిన గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇవ్వకపోవడాన్ని దళిత వివక్షగా చూశారు. కాంగ్రెస్ మద్దతుతో 113 సీట్లు దక్కినా, మెజారిటీకి 5 సీట్లు తక్కువగా ఉండటంతో రెండుసార్లు తిరస్కరించారని విమర్శించారు. **టీవీకే పరిస్థితి మరియు గవర్నర్ నిర్ణయం** తమిళనాడు శాసనసభలో టీవీకే అతిపెద్ద పార్టీగా ఎదిగింది. ప్రజల మద్దతుతో ఇంత ప్రాచుర్యం పొందడం గొప్ప విషయమని చందు నాయక్ పేర్కొన్నారు. గవర్నర్ రాజభవన్‌లో మెజారిటీ పరీక్షించకుండా తిరస్కరించడం తప్పుగా భావిస్తున్నారు. బల నిరూపణ శాసనసభలోనే చేయాలని, పీఎం మోడీ, అమిత్ షా కుట్రలతో గవర్నర్ కీలకబొమ్మగా మారాడని ఆరోపించారు. **కేంద్ర ప్రభుత్వ వైఖరి విమర్శ** ఎస్సీ, ఎస్టీ, బీసీలపై కేంద్రం వైఖరి స్పష్టమవుతోందని చెప్పారు. దళితుడైన టీవీకే నేత విజయక్కు సీఎం అవకాశం ఇవ్వకుండా కేంద్రం గవర్నర్‌ను ఉపయోగిస్తోందని ఆగ్రహం. కాంగ్రెస్ బడుగు బలహీనులకు ప్రాధాన్యత ఇస్తుందని పోల్చారు. తెలంగాణలో బీజేపీ ప్రసక్తి లేదని, ఊహాగానాలు మాత్రమేనని వ్యాఖ్యానించారు. **ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్ పిలుపు** టీవీకే కు ప్రభుత్వ ఏర్పాటు అవకాశం ఇవ్వాలని గవర్నర్‌ను కోరారు. లేకపోతే దేశవ్యాప్తంగా కేంద్ర తీరుపై ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ప్రజాఆదరణ ఉన్నవారికి అవకాశం ఇవ్వాలని, కుట్రలు చేసే పార్టీలకు కాదని ప్రజలను పిలిపించారు. పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రానికి గుణపాఠం చెప్పాలని సూచించారు.

# జనగణనను పకడ్బందీగా నిర్వహించాలి: మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 8:** దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన-2027 ప్రక్రియను మున్సిపాలిటీ పరిధిలో అత్యంత పకడ్బందీగా చేపట్టాలని తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ సిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జనగణన విధులు నిర్వహించే ఎన్యూమరేటర్లకు సెన్సస్2027 మెటీరియల్‌ను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో ఈ జనగణన జరుగుతోందని తెలిపారు. రెండు దశల్లో జరిగే ఈ ప్రక్రియలో భాగంగా.మే 11నుంచి జూన్ 9 వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారు.2027 ఫిబ్రవరిలో వ్యక్తుల వారీగా పూర్తి సమాచారాన్ని సేకరిస్తారు.ప్రభుత్వం భవిష్యత్తులో రూపొందించే సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలకు జనగణన డేటా ప్రాతిపదికగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్య, అక్షరాస్యత, లింగ నిష్పత్తి, నివాస స్థితిగతులు మరియు ఉపాధి వంటి కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుంటారని, అందుకే ఎక్కడా తప్పులు లేకుండా వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచించారు.పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో స్వయంగా నమోదు చేసుకునే (ావశ్రీట-జుఅబఎవతీఖఅశీఱ) అవకాశం ఉందని కమిషనర్ వెల్లడించారు.ఈ నెల 10వ తేదీ లోపు https://se.census.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకుని, ఆ తర్వాత వచ్చే ఐడి నెంబర్‌ను ఎన్యూమరేటర్లకు చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఎస్.కే. దర్గా హుస్సేన్, ప్రవీణ్ రెడ్డి, పవన్ కళ్యాణ్, ప్రసన్న కుమార్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

